క్లుప్తంగా

అపరిశుభ్రతతో అనారోగ్యం

శంకరపట్నం: పరిసరాల అపరిశుభ్రతతోనే అనారోగ్యం బారినపడతామని కేశవపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శ్రావణ్ అన్నారు. మండలంలోని ఆముదాలపల్లి గ్రామంలో శుక్రవారం డ్రై డే, ఫీవర్ సర్వే నిర్వహించగా ఎక్కువ మంది జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించారు. నిల్వ నీటిని పారబోయించారు. మండలంలోని కేశవపట్నం అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. పోషక విలువలు, పరిశుభ్రత గుర్చి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణప్రసాద్, ఎంపీవో ప్రభాకర్, సూపర్‌వైజర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ వద్ద నిరసన



ప్లాంట్ వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

రామడుగు: మండలంలోని గుండి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న వాటర్ ప్లాంట్ మూతపడి పదిహేను రోజులు గడుస్తున్నా మరమ్మతులు చేయకపోవడంతో నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు శుక్రవారం వాటర్ ప్లాంట్ ఎదుట నిరసన తెలిపారు. వర్షాకాలంలో కలుషితనీరు తాగి వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని సంబంధిత అధికారులు ప్లాంట్‌కు మరమ్మతులు చేసి శుద్ధనీరు అందించాలని డిమాండ్ చేశారు.

ఉపకార వేతనాలు అందజేత



చెక్కులు అందిస్తున్న మేనేజర్ అశోక్‌కుమార్

రామడుగు: మండలంలోని వెదిర కేజీబీవీ విద్యార్థులకు అంబేడ్కర్ విద్యాజ్యోతి పథకం ద్వారా ఉపకార వేతనాలు మంజూరయ్యాయి. 5, 6, 7వ తరగతులకు చెందిన శ్రీచందన, రాధిక, వైష్ణవికి రూ.మూడు వేల చొప్పున, 8, 9, 10వ తరగతులకు చెందిన లిల్లి, జెస్సీ, లతకు రూ. ఐదువేల చొప్పున మంజూరైన వేతనాల చెక్కులను వెదిర కెనరా బ్యాంక్ మేనేజర్ అశోక్‌కుమార్ శుక్రవారం అందజేశారు. పాఠశాల ప్రత్యేకాధికారి కవిత, ఉపాధ్యాయులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

ముందస్తు రాఖీపౌర్ణమి

హుజూరాబాద్: పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్‌లో బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ముందస్తు రాఖీ పౌర్ణమి జరుపుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీస్ మాట్లాడుతూ.. సోదరీమణులకు సోదరులు ధైర్యం ఇవ్వాలనిన్నారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణి, జ్యోతి, రాజయ్య, ఈశ్వరయ్య, నిరంజన్, పోస్ట్ మాస్టర్ మహేందర్, రాజు, వేణు, శ్రీనివాస్, సందీప్, గౌరవ్ అనిల్ తదిరతులు ఉన్నారు.

గుండ్లపల్లిని విభజించొద్దు

గన్నేరువరం: గుండ్లపల్లిని రెండు గ్రామ పంచాయతీలుగా విభజించొద్దని కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉప సర్పంచ్ కాల్వ కొమురయ్య, బెతెల్లి రాజేందర్‌రెడ్డి, వంగాల సత్యనారాయణరెడ్డి, వంగాల రాంరెడ్డి శుక్రవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను హైదరాబాద్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో కొత్తగా ఏర్పడే గ్రామ పంచాయతీల్లో గుండ్లపల్లి స్టేజీ తెరమీదకు వచ్చిందని, విశాల గుండ్లపల్లిని విభజిత గుండ్లపల్లిగా చేయొద్దని కోరారు. గ్రామ ప్రజలందరి ఏకాభిప్రాయం తీసుకున్నామని, న్యాయం చేయాలని కోరినట్లు తెలిపారు.

హిందువులపై దాడులకు నిరసనగా ర్యాలీ

చొప్పండి: బంగ్లాదేశ్‌లో హిందువులు, దేవాలయాలపై జరుగుతున్న దాడులకు నిరసనగా శుక్రవారం హిందూ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చొప్పదండి పట్టణ బంద్ విజయవంతమైంది. దుకాణాలు, హోటళ్లు, వాణిజ్య సముదాయాలు, పాఠశాలలు మూసివేశారు. ఐక్య వేదిక నాయకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. హిందువులపై హత్యాకాండ, అఘాయిత్యాలను ఖండించారు. కార్యక్రమంలో వీహెచ్‌పీ అధ్యక్షుడు పడకంటి కృష్ణ, కొల్లూరి ఆనందం, దండె లింగన్న, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, మొలుమూరి రమేశ్, పొన్నాల తిరుపతి, దూస రాము, ఎన్నం మునిందర్, కొక్కుల కనుకయ్య, చీకట్ల లచ్చయ్య, బొల్లం సాంబమూర్తి, పచ్చునూరి తిరుపతి, చెట్ల రాంకిషన్, గుర్రం ఆనందరెడ్డి, సిరిపురం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్: దాడులకు నిరసనగా అఖిలపక్షం నాయకులు ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం హుజూరాబాద్ బంద్ విజయవంతమైంది. పట్టణంలోని వర్తక, వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు బంద్ పాటించాయి. కార్యక్రమంలో హిందుత్వవాదులు రాజు, కె. శ్రీనివాస్, ఎ.వాసు, ప్రభాకర్, విజయ్ తదితరులు ఉన్నారు.



సైదాపూర్: వెన్కెపల్లి సంతోషిమాత ఆలయంలో పూజలు చేస్తున్న మహిళలు



రామడుగు: శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో..

ప్రత్యేక పూజలు, వ్రతాలు

రామడుగు: మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని శ్రీవరలక్ష్మీ వ్రతం, పూజ లు వైభవంగా నిర్వహించారు. గోపాల్‌రావుపేట శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో వేద పండితులు సత్యనారాయణాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. మండలంలోని గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ పాఠశాలలో వరలక్ష్మీ వ్రతాన్ని విద్యార్థులు వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సైదాపూర్: మండలంలోని ఆకునూర్, వెన్నంపల్లి, ఎగ్లాస్‌పూర్, బొమ్మకల్ గ్రామాల్లోని ఆలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రం వెన్కెపల్లి సంతోషిమాత ఆలయంలో మహిళలు వ్రతం, పూజలు నిర్వహించారు.

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నంలో మహిళలు వరలక్ష్మి వ్రతం నిర్వహించి ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

జమ్మికుంట: పట్టణంలోని సంతోషిమాత, శ్రీవిశ్వేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి, రామాలయాల్లో దేవాలయాల్లో మహిళలు వ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, ఒడిబియ్యం, వాయినాలు ఇచ్చుకున్నారు. అందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని సన్నిధిలో ఉపవాస దీక్ష చేపట్టి వేదపండితుల ఆశీర్వచనం పొందారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.



రామడుగు: అల్ఫోర్స్ స్కూల్‌లో...



జమ్మికుంట: శివాలయంలో..



శంకరపట్నం: కేశవపట్నంలో..

అంగన్‌వాడీ సేవలు వినియోగించుకోవాలి

గంగాధర: అంగన్‌వాడీ సేవలను గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్ సూచించారు. మండలంలోని గట్టుభూత్కూర్ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులకు ఆటపాటల ద్వారా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రీస్కూల్ బోధన చేస్తారని తెలిపారు. వనమహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని సూచించారు. తల్లులు, పిల్లలకు పోషకాహార ప్రాముఖ్యత, వ్యక్తిగత, పరిసరాల శుభ్రత గుర్చి వివరించారు. ఎంపీడీవో జనార్దన్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక, కార్యదర్శి పవన్, అంగన్‌వాడీ టీచర్లు అనంతలక్ష్మి, సరోజ, ఆశవర్కర్లు, తల్లులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి రామానుజాచార్యులు

గన్నేరువరం: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పౌష్టిహారాన్ని గర్భిణులు, బాలింతలు, పిల్లలు క్రమం తప్పకుండా తీసుకోవాలని మండల ప్రత్యేకాధికారి రామానుజాచార్యులు అన్నారు. మండలంలోని మైలారం, సాంబయ్యపల్లె అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పౌష్టికాహారంపై శుక్రవారం సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఈవో శంకర్, సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్, వివో అధ్యక్షురాలు శారద, పద్మ, ఆశవర్కర కవిత పాల్గొన్నారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

జమ్మికుంట: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్‌గౌడ్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను కోరారు. మండలంలోని కోరపల్లి గ్రామంలో శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని ముందుస్తు వేడుకలు నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని, మృతిచెందిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేసియా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కాటమయ్య, మోపెడ్ వాహనాలను నిరుపేద గీత కార్మికులకు అందించాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తాళ్లపెల్లి శ్రీనివాస్‌గౌడ్, పల్లె రవిగౌడ్, పొడాల లక్ష్మయ్య, ఇల్లందుల సంపత్ గౌడ్, గండి యాదగిరి, బండ సంపత్, తాళ్లపెల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ జయంతి రాష్ట్ర కన్వీనర్‌గా వీరస్వామిగౌడ్

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా మండలంలోని తనుగుల గ్రామానికి చెందిన సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కె వీరాస్వామిగౌడ్‌ను నియమించారు. ఈసందర్భంగా జక్కె వీరస్వామి గౌడ్ మాట్లాడుతూ.. పాపన్న గౌడ్ స్ఫూర్తితో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రభుత్వం కన్వీనర్‌గా నియమించిందన్నారు. నియామకానికి ఉత్తర్వులు జారీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశంగౌడ్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

చొప్పదండి: పట్టణంలోని శ్రీవేంకటేశ్వర మణికంఠ ఆలయంలో శనివారం స్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు బొడిగె వెంకటేశ్ తెలిపారు. ఉదయం ఉత్సవమూర్తులతో నగర సంకీర్తన, ఎదుర్కోలు, కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం అన్నప్రసాదం, రాత్రి భజన కార్యక్రమం, అల్పాహారం ఉంటుందని, అన్నప్రసాద కార్యక్రమానికి విరాళాలు అందించే భక్తులు ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు.

నియామకం

మానకొండూర్: మండలంలోని ముంజంపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జానపద గాయకుడు, యూట్యూబ్ స్టార్ కైరి తిరుపతిగౌడ్ సాంస్కృతిక సారథి కళాకారుల సంఘం జిల్లా గౌరవ సలహాదారుడిగా నియామకమయ్యారు. తిరుపతి గౌడ్ నియామకం పట్ల పలువురు కళాకారులు, సాహితీవేత్తలు, కళాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

నూతన కమిటీలు

హుజూరాబాద్: పట్టణంలోని బేడ బుడగ జంగం యూత్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం నిర్వహించారు. అధ్యక్షుడిగా మోతె మోహన్, ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి భూపతి రాజు, గంధం మధు, ఉపాధ్యక్షుడిగా పర్దం రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గంగరాజు, కల్యాణం శ్రీనివాస్, తూర్పాటి రాజు, గంధం శ్రీనివాస్, తూర్పాటి సమ్మయ్య, పురాణం శ్రీనివాస్, తూర్పాటి పృథ్వీరాజ్, మోటం దేవరాజ్, తూర్పాటి భగవాన్, తూర్పాటి కృష్ణం రాజు, భూతం అంజన్న, రాజు తదిరతులున్నారు.

చొప్పదండి: పట్టణంలోని అక్సా మజీద్ నూతన అధ్యక్షుడిగా ఎండీ షాదుల్లా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా అస్గర్ అలీ, ఎండీ హైమత్ హుస్సేన్, ఎండీ హలీ, ప్రధాన కార్యదర్శిగా ఎండీ ముస్తాఫా, కార్యదర్శులుగా ఎండీ శంషొద్దీన్, ఎండీ ఫయాజ్, కోశాధికారులుగా నాసర్, జలీల్‌ను ఎన్నికయ్యారు.

ఉత్తమ సేవలకు ప్రశంస





ప్రశంసా పత్రాలు అందుకుంటున్న శ్రీనివాస్, శంకర్

మానకొండూర్‌రూరల్: మండలంలోని పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్, శంకర్ విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు పంద్రాగస్టు రోజున ఐటీ, పరిశ్రమలశాఖా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా తోటి సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రశంసా పత్రం అందుకోవడంతో బాధ్యత మరింత పెరిగిందని అన్నారు.

రైల్వే సమాచారం

జమ్మికుంట నుంచి ప్రతిరోజు నడిచే రైళ్ల సమాచారం

జమ్మికుంట నుంచి కరీంనగర్, బల్లార్షా(ఎగువ) వైపు..		
12761:	తిరుపతి–కరీంనగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్(గురు, ఆదివారాలు)	05.26 గంటలకు
17003:	రామగిరి ఎక్స్‌ప్రెస్–కాజీపేట్–సిర్పూర్ టౌన్	06.05 గంటలకు
17011:	ఇంటర్‌సిటి ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	07.55 గంటలకు
17033:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్–భద్రాచలం రోడ్ టూ బల్లర్షా	10.01 గంటలకు
12757:	కాగజ్‌నగర్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	10.43 గంటలకు
12721:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–హైదరాబాద్ టూ హాజరాయ్ నిజామోద్దీన్	(రాత్రి)1.44 గంటలకు
12771:	రాయ్‌పూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ రాయ్‌పూర్ జంక్షన్	(రాత్రి)1.04 గంటలకు
12791:	ధానాపూర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ ధానాపూర్	11.34 గంటలకు
16093:	లక్నో ఎక్స్‌ప్రెస్(బుధ, శని)–ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో జంక్షన్	18.08 గంటలకు
16031:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, బుధ, గురువారాలు)– ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ టూ లక్నో	18.08 గంటలకు
17233:	భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్–సికింద్రాబాద్ టూ సిర్పూర్ కాగజ్‌నగర్	18.25 గంటలకు
17035:	కాజీపేట్ బల్లార్షా ఎక్స్‌ప్రెస్–కాజీపేట్ టూ బల్లార్షా	23.18 గంటలకు
12592:	యశ్వంత్‌పూర్ టూ గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్(మంగళవారం)	08.55 గంటలకు
జమ్మికుంట నుంచి కాజీపేట్, వరంగల్(దిగువ) వైపు..		
12772:	రాయ్‌పూర్ సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–రాయ్‌పూర్ టూ సికింద్రాబాద్	04.11 గంటలకు
17234:	భాగ్యనరగ్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	05.44 గంటలకు
17036:	బల్లార్షా కాజీపేట్ ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	07.20 గంటలకు
17012:	ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	13.55 గంటలకు
17034:	సింగరేణి ఫాస్ట్ ప్యాసింజర్ సిర్పూర్‌టౌన్ టూ భద్రాచలం రోడ్	14.45 గంటలకు
16032:	అండమాన్ ఎక్స్‌ప్రెస్(ఆది, సోమ, గురు)– శ్రీమాతా వైష్ణోదేవి కత్రా టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	15.34 గంటలకు
16094:	లక్నో ఎక్స్‌ప్రెస్ (మంగళ, శుక్ర)– లక్నో జంక్షన్ టూ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్	16.09 గంటలకు
12758:	కాగజ్‌నగర్ ఎక్స్‌ప్రెస్–సిర్పూర్ కాగజ్‌నగర్ టూ సికింద్రాబాద్	16.30 గంటలకు
12792:	సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్–దానాపూర్ టూ సికింద్రాబాద్ 1	7.42 గంటలకు
12722:	దక్షిణ్ ఎక్స్‌ప్రెస్–నిజామోద్దీన్ టూ హైదరాబాద్ జంక్షన్	23.19 గంటలకు
17004:	రామగిరి ఎక్స్‌ప్రెస్–బల్లార్షా టూ కాజీపేట్	19.09 గంటలకు
12762:	కరీంనగర్, తిరుపతి ఎక్స్‌ప్రెస్(గురు, ఆది) కరీంనగర్ టూ తిరుపతి	20.24 గంటలకు
12591:	గోరఖ్‌పూర్ టూ యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్(ఆదివారం)	10.09 గంటలకు

వాజ్‌పేయ్ సేవలు మరువలేం

వీణవంక: దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయ్ దేశానికి చేసిన సేవలు మరవలేమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని చల్లూరు గ్రామంలో శుక్రవారం వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రధానిగా మూడుసార్లు ప్రమాణ స్వీకారం చేసి, దేశ అభివృద్ధికి ఎంతగానో పాటు పడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సంపత్‌రావు, గౌతమ్‌రెడ్డి, జెల్ల సుధాకర్, రెడ్డి మల్లేశ్, సదానందంగౌడ్, కుమార్, గోవిందారెడ్డి, వీరాస్వామి, తదితరులు ఉన్నారు.



నివాళి అర్పిస్తున్న గంగాడి కృష్ణారెడ్డి, తదితరులు

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్ గ్రామంలో వాజ్‌పేయి వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు అనిల్ పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో దండు కొంరయ్య, సమ్మిరెడ్డి, అశోక్, నరేందర్, సారయ్య, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

సాక్షి నెట్‌వర్క్: మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మహిళలకు కేటీఆర్ క్షమాపణ చెప్పాలని నినాదాలు చేశారు.అహంకారంతో మాట్లాడిన కేటీఆర్ ఇకనైనా ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. సభ్యసమాజం తలదించుకునేలా కేటీఆర్ మాట్లాడారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేకపోతున్నారని ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకుబోమన్నారు.



శంకరపట్నం: కేశవపట్నంలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆరుగురు జేఎల్‌ఎంలకు ఏఎల్‌ఎంగా పదోన్నతి

సైదాపూర్: మండలంలో పని చేస్తున్న ఆరుగురు జేఎల్‌ఎంలు రాజకొమురెల్లి, కార్తీక్, శ్రీకాంత్, దేవరాజు,శ్రీనివాస్, భువన్ ఏఎల్‌ఎంగా పదోన్నతి పొందారు. ఈమేరకు ఏఈ ఆంజనేయులు శుక్రవారం వారికి పదోన్నతి పత్రాలు అందజేశారు.

క్వింటాల్ పత్తి రూ.7,250

జమ్మికుంట: జమ్మికుంట వ్యవసాయ పత్తి మార్కెట్‌లో శుక్రవారం క్వింటాల్ పత్తి రూ.7,250 ధర పలికింది. మార్కెట్‌కు శని, ఆదివారాలు సాధారణ, సోమవారం రాఖీ పౌర్ణమి సందర్భంగా మూడు రోజులపాటు సెలవని, మంగళవారం యథావిధిగా మార్కెట్‌లో క్రయవిక్రయాలు కొనసాగుతాయని కార్యదర్శి మల్లేశం తెలిపారు.

హామీలకే పరిమితం

- ఏళ్లుగా సింథటిక్ ట్రాక్ కోసం ఎదురుచూపు
- ఇబ్బందులు పడుతున్న పట్టణ వాకర్స్
- మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన సమస్యగా మారనున్న వైనం

జమ్మికుంట: జమ్మికుంట మున్సిపల్ పరిధి దినదినం విస్తరిస్తోంది. పట్టణ జనాభాకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించాల్సిన మున్సిపల్‌పై ఉంది. ప్రస్తుతం ప్రతి ఒక్కరూ నడకపై ఆసక్తి కనబరుస్తున్నారు. చిన్నా, పెద్ద లింగభేదం లేకుండా అందరూ నడకకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆరోగ్యవంతమైన జీవనానికి రోజూ నడక, వ్యాయామం చేయాలని వైద్యులు సూచిస్తున్నారు. పట్టణంలో సింథటిక్ ట్రాక్ నిర్మాణం ఏళ్లుగా హామీలకే పరిమతమవుతోంది. మరోవైపు సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్యంపై పెరుగుతున్న శ్రద్ధ..

జమ్మికుంట పట్టణ జనాభా సూమారు 50– 60 వేల వరకు ఉంటుంది. మారుతున్న ఆహార శైలి, వాతావరణం, ఇతర పరిస్థితుల వల్ల ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహిస్తున్నారు. దీంతో వేలాది మంది రోజూ ఉదయం, సాయంత్రం వాకింగ్ చేస్తున్నారు. వాకింగ్‌కు పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానం కేంద్ర బిందువుగా మారింది. గ్రౌండ్‌కు అన్ని వైపులా మొక్కలు నాటారు. ఇప్పుడిప్పుడే ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతోంది. ప్రజలకు ఉపయోగకరంగా ట్రాక్ ఏర్పాటు చేసి, ఆరోగ్యమైన సమాజ నిర్మాణం కోసం పాటుపడాల్సిన అవసరం ఉంది.


రోడ్డుపై వాకింగ్‌తో ప్రమాదాలు..

కాలేజీ గ్రౌండ్‌లో వాకింగ్ ట్రాక్ లేక రోడ్డుపై వాకింగ్ చేస్తూ ప్రమాదాల బారినపడుతున్నారు. అంతేకాకుండా వాహనాల నుంచి వెలువడే పొగ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. పట్టణ జనాభా పెరగడం, ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతుండటంతో సింథటిక్ ట్రాక్ పట్టణంలో ప్రధాన సమస్యగా మారనుంది. అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సింథటిక్ ట్రాక్ ప్రధాన సమస్యగా ఉండే అవకాశం ఉంది. స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించి ఎన్నికల లోపు ప్రజల ఆకాంక్షను నెరవేర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు.



బురదమయంగా వాకింగ్ ట్రాక్


మొరం పోయించాం



గతంలో వాకర్స్ అసోసియేషన్ ద్వారా డబ్బులు పోగుచేసి అరవై ట్రిప్పుల మొరం పోయించాం. వర్షాలకు మట్టి కొట్టుకపోయి బురద, గుంతలమయంగా తయారైంది. ప్రజాప్రతినిధులు ఎన్నికలకు ముందు సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామని హామీలు ఇస్తున్నారు. కానీ నిధులు మంజూరు చేయించడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వమైనా ట్రాక్ ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– కొండ రాజు,వాకర్, పద్మశాలీ వీధి, జమ్మికుంట

మంత్రి దృష్టికి తీసుకెళ్లాం



పట్టణ ప్రగతిలో రూ.పది లక్షలు మంజూరు కాగా టెండర్‌ను దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేయడంలేదు. మున్సిపల్ నుంచి నోటీసులిచ్చాం. సింథటిక్ ట్రాక్ సమస్యను రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకుపోయాం. మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రత్యేక సౌకర్యాల కల్పనకు తీర్మానం చేశాం. పట్టణ ప్రజల కోసం వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి కృషి చేస్తాం

– దిడ్డి రాము, వార్డు కౌన్సిలర్, జమ్మికుంట

నడకతో ఆరోగ్యానికి మేలు



మారుతున్న జీవనశైలితో ప్రజలు రోగాల బారినపడుతున్నారు. నడకతో ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. బ్లడ్ ప్రెజర్, హైపర్ టెన్షన్, రక్తంలోని షుగర్ లెవల్స్‌ను నియంత్రిస్తుంది. మానసిక ఒత్తిడిని దూరం చేయడంతోపాటు రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ప్రతి రోజూ కనీసం 30 నుంచి 40 నిమిషాలు నడిస్తే ఆరోగ్యానికి మంచిది.

– డాక్టర్ కన్నవేణ తిరుపతి, జనరల్ ఫిజీషియన్, షుగర్ వ్యాధి నిపుణులు, జమ్మికుంట

రుణమాఫీపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు



చిగురుమామిడి: సుందరగిరిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

సైదాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 2 లక్షల రుణమాఫీ చేయడం పట్ల మండల కేంద్రంలో నాయకులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ అధ్యక్షుడు మండల సుధాకర్, డీసీసీ అధికార ప్రతినిధి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో కాంగ్రెస్ కార్యకర్తలు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. అంతకు ముందు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. పార్టీ మండలశాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సత్యనారాయణరెడ్డి, నాయకులు మల్లేశం, భారతీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.